# ముసలి బ్రహ్మ

పందిళ్ళ నిర్మల



బ్రహ్మదేవుడు విశ్వశిల్పి కావచ్చు గాక! ఎంతో కాలంగా సృష్టి చేస్తుండటంవల్ల ముసలితనం వచ్చి, విసిగిపోయి కొన్ని పొరపాట్లు చేస్తుంటాడు. కాకపోతే ప్రేమించుకున్న జంటల్ని కలపకుండా, జీవితాలు విషాదమయం చేయవలసిన అవసరం ఏమిటి? జీవితాలు విషాదమయమైతే ఆ ముసలి బ్రహ్మ వినోదిస్తుంటాడేమో!

స్పెషల్ రూమ్‌లోకి నడిచింది నర్స్.

"హల్లో, గుడ్ మార్నింగ్!" అన్నాడు ప్రకాశం.

"గుడ్‌మార్నింగ్!" అంది శకుంతల థర్మామీటరు విదిలిస్తూ.

"ఏవమ్మోయ్! 'గుడ్‌మార్నింగ్' మీ ఇద్దరికేగాని, నాకు లేదేమి టిహనా!" గట్టిగా అన్నాడు పక్క బెడ్ మీద ముసలాయన.

"అదికాదు, తాతగారూ! మీ కళ్ళు కొంచెం మసగ్గదా! తెల్లారిందీ, లేందీ మీ కెలా తెలుస్తుందిలే అనుకొన్నా రిపిడ! ..." ప్రకాశం నవ్వుతూ అన్నాడు.

"చూడబ్బాయ్! నా చూపు సంగతి నీకు తెలీదు..."

"నాకు తెలుసు, సార్! ఆవిడికి చెప్పండి ..."

"చూడమ్మాయ్! బి. ఎ. ఫైనల్ ఇయర్ చదివేప్పుడు అనుకొంటా, మా కాలేజీ వార్షికోత్సవాల్లో మేము ఓ రోజు డ్రామా వేశాము..."

"అబ్బ! ప్రొద్దున్నే కథ మొదలెట్టేరూ? ..." విసుగ్గా అంది శకుంతల.

"అడ్డురాకు మధ్యలో! నువ్వుగాకపోతే ఆ కుర్రాడు వింటాడు. ఏమోయ్, స్టూడెంటూ, డ్రామాకి కొన్ని వందల మంది ఆడాళ్ళు వచ్చారు. అందుచేత మేము చాలా ఉషారుగా నటించేస్తున్నాం. అంతమందిలోనూ ఓ చిన్నది నేనేం జోక్ వేసినా పగలబడి నవ్వేస్తోంది. ఒకటి రెండు సార్లు ఆ అమ్మాయి వంక పరీక్షగా చూశాను. అంతే! వారం రోజుల్లో ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకొన్నాను. దీన్నిబట్టి చూసుకో నా చూపు ఎంత శక్తి కలదో!"

"మరి, ఆ అమ్మాయి ఒప్పుకుందా, తాతగారూ?"

"చచ్చినట్లు! చూస్తూనే ఉన్నావుగ నేనంటే ఎంత అప్పో దానికి. నాకోసం చచ్చి చెడి రోజుకి పది సార్లు ఇంటికీ, హాస్పిటల్‌కీ తిరుగుతూంది ..."

"ఏమోనండీ! మా స్నేహితు డొకడు పక్కింటమ్మాయిని ప్రేమించేసి 'పద! పెళ్ళి చేసుకొందా మన్నా' డండి. ఆ అమ్మాయి ఇలా నవ్వేసి లాగి చెంప మీద కొట్టిందండీ! ..."

ముసలాయన గొల్లున నవ్వేడు.

"దీని అర్థం ఆ పిల్ల రాక్షస జాతికి చెందిందన్న మాట! అన్నట్లు, నీకు తెలీదనుకుంటా! ఆడాళ్ళలో రెండు రకాలున్నారు. రాక్షసులు, దేవతలు. ఇప్పు డీ శకుంతలమ్మ ఉందనుకో! దేవతల తాలూకు పిల్ల. నువ్వేమయినా అను! కోపం రాదు." శకుంతల నవ్వేసింది.

"కోసెయ్యకండి, తాతాజీ! పొగడ్తలకి పొంగిపోయే దాన్ని కాదు నేను ..."

"నమ్మకండి తాతగారూ! పొగడ్తలకి లొంగని ఆడాళ్ళు ఇండియాలో లేరని మొన్నే డైరీలో వ్రాసుకొన్నాను. ఆఫ్‌కోర్స్! ఫారిన్‌లో ఆడాళ్ళ సంగతి నా కంతగా తెలీదనుకోండి! ..."

"కరెక్ట్! అనుభవం లేకపోయినా కత్తిలాంటి మాట వాడావోయ్! ..."

"ఇదిగో థర్మామీటర్! టెంపరేచర్ చూడండి..." తాతగారికి థర్మామీట రిచ్చింది శకుంతల.

"ఇంకా టెంపరేచ రెందుకమ్మాయ్! ఎప్పుడు హరీ అంటానో నాకే తెలీదు. ఏమోయ్, ప్రకాశం?"

"అవునండీ! ఎప్పుడో హరీ అనేస్తారు! ఓ వేళ మీ కవడానికి నోరు రాకపోయినా శకుంతల గారి మందులు అనిపించేస్తాయి ..."

"అబ్బబ్బ! మీ ఇద్దరినీ వేరో రూములో పడెయ్యమని డాక్టరుగారికి చెబుతాను ..." చిరుకోపంగా అంది శకుంతల.

"అంత కోపంగా ఉంటే ఆ ముసలాయన్నే ఇంకో వార్డులో పడెయ్యండి. నేనిక్కడే ఉంటాను ..." అన్నాడు ప్రకాశం.

"ఒరేయ్, స్టూడెంటూ! ముసలాడి కెంత ద్రోహం తలపెట్టేవురా! శకుంతలమ్మా! ప్రక్కవార్డులో రాక్షస జాతి నర్స్ ఉంది. నేనంటే పీకలదాకా కోపం ఆ పిల్లకి. అక్కడ పడేసేనో నిమిషాల్లో వైకుంఠం చేర్చేస్తుంది నన్ను..."

శకుంతల నవ్వుకొంటూ అక్కడినుంచి వెళ్ళిపోయింది.

"ఏమండోయ్! థర్మామీటర్ నా కివ్వరేం?" అరిచాడు ప్రకాశం.



"ఏమక్కర్లేదు! మీ ముఖం చూస్తేనే తెలుస్తుంది మీ కే జబ్బూ లేదని. హాయిగా కాలేజీలో చదువుకోక ఇక్కడికి వస్తారు, మా ప్రాణాలు తియ్యడానికి ..."

"ఇక్కడమాత్రం చదవటం లేదని ఎవరన్నారండీ... కావాలంటే చూడండి! ఇదిగో, నా ఇంగ్లీష్ టెక్స్టు..." తలగడ క్రిందనించి పుస్తకం బైటికి లాగా డతను.

"మీతో మాట్లాడ్డం మొదలెడితే నా డ్యూటీ ఇక్కడే అయిపోతుంది... అయ్యబాబోయ్! డి. ఎం. ఓ. వచ్చేవేళయింది ..." అంటూ పరుగుతో వెళ్ళిపోయింది శకుంతల.

"చాలా మంచి పిల్లోయ్! కిందటి జన్మలో దేవతల తాలూకు ఫామిలీ గాళ్ అయి ఉంటుంది ..."

"ఏమో, తాతా! నా కీ జన్మలోనే దేవతలా అనిపిస్తోంది..."

"ఊరుకొన్నకొద్దీ వెర్రి కెక్కుతున్నావే! 'తాతగారూ' అల్లా కాస్త చనువుగా ఉండేసరికి 'తాతా' అని పిల్చేస్తున్నావ్!"

ఇద్దరూ గట్టిగా నవ్వుకున్నారు.

మధ్యాహ్నం ఏవో టాబ్లెట్స్ తీసుకొని మళ్ళీ గదిలోకి వచ్చింది శకుంతల. ముసలాయన కాలేజీలో జరిగిన ఓ ప్రేమ కథని ప్రకాశానికి వివరిస్తున్నాడు. శకుంతలని చూడగానే ఇద్దరూ గప్‌చిప్ అయిపోయారు.

"ఇదిగో! ఈ టాబ్లెట్స్ వేసుకోండి! పాతని

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100 జ న రోడ్ మదరాసు 7

ఎలెక్ట్రిక్ అండ్ రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, ఎసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్వయిజరీ, వైరింగ్ వగైరాయొక్క పూర్తి గైడు. (800 చిత్రపటములు.) రు. 12-50 వి.పి. పోస్టేజి రు 2/-.

**Sulekha Book Depot (E)**
**Aligarh**

సువాసనలు వెదజల్లే,
మీకు సొగసు సమకూర్చే
పామొలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం ఎన్నిక చేయబడ్డాయి! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి ... మీరు ఇక ... పామొలీవ్ లవెండర్ టాల్కుతో ... పామొలీవ్ లవెండరును వళ్ళు అంతా జల్లుకొని సొగసుగా వుండండి.

పామొలీవ్ లవెండర్ టాల్కుతో ఎప్పుడూ
తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి




ఇంకా, పామొలీవ్ టాల్కు డీలక్సు 17 మనోహరమైన సువాసనల కలిగి ఉన్నది
PT.6.B.TEL.

[illegible] ఉంటే ఇచ్చెయ్యండి [illegible] చేస్తాను ."

ప్రకాశం ఎక్స్‌రే నుంచి యాడ్రెస్ [illegible]

"అంత విచారం పడుతున్నారెందుకూ? అంత [illegible]?"

"మరేనండీ! జీవితం మీద విసుగొచ్చిందే [illegible] పనికొస్తాయని ..."

"ఇంకోసారి ఇలాంటి పాడు పిచ్చి చేశారంటే..." కోపంగా అంది శకుంతల.

"చేశారంటే? ..." ముసలాయన, ప్రకాశం ఒక్కసారిగా అడిగారు "ఏం చేస్తారు?"

"ఇద్దరి చెవులూ కోసేస్తాను ..."

"ముందు ఆ ముసలాడివి కోసెయ్యండి ..." అన్నాడు ప్రకాశం.

"ఒరే, సన్నాసీ! అమ్మమ్మమ్మ! .. ఎంత ద్రోహం .."

శకుంతల నవ్వుకొంటూనే బయటికి వెళ్ళిపోయింది.

ఆ రాత్రి ఆమెకి చాలాసేపటి వరకూ నిద్ర పట్ట లేదు. కొంచెంసేపు ప్రకాశాన్ని గురించి ఆలోచించింది. చాలా సరదా, ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉంటాడతను. అలాంటి మనుష్యుల్నే తను లైక్ చేస్తుంది. అందరూ అలాంటి పేషెంట్లే ఉంటే తనకి డ్యూటీ చేసినట్లే ఉండదు. ముసలాయన కూడా అంతే. ఆ వయసులో అంత చురుకుగా చాలా తక్కువ మంది ఉంటారు. ఆ తరవాత ఆమె ఆలోచనలు తన చిన్న నాటి కలల మీదకు పోయినాయి. అమ్మంటే విపరీతమైన ప్రేమ తనకి. ఎందుచేతో ఇంటి దగ్గిర ఉన్నంత సేపూ ఆమె కొంగు పట్టుకొనే తిరుగుతూండేది. తండ్రితో తనకి మొదటినించీ అంత చనువు లేదు. ఆయన్ని చూస్తూంటే భయంగా కూడా ఉండేది. పొద్దున్నే వెళ్ళిపోయి రాత్రి ఎప్పటికో వచ్చేవాడు. తన క్లాసు అమ్మాయి భాగ్యలక్ష్మికి ఎస్సెల్సీ చదువుతూండగా వివాహమయింది. తను పెళ్ళికి వెళ్ళింది అప్పటినుంచి తనలో కొన్ని ఊహలు కలిగినాయి. తను కూడా భాగ్యలక్ష్మిలా పెళ్ళి చేసుకోవాలి. ఓ చిన్న ఇల్లూ, ఇంటి ముందు చిన్న పూలతోటా ఉండాలి. భర్త ఆఫీసుకెళ్ళగానే తను ఇల్లంతా సర్ది శుభ్రంగా ఉంచుతుంది. అతను సాయంత్రం వచ్చేసరికల్లా తను చిరునవ్వుతో ఆహ్వానిస్తుంది. ఫ్లాస్కులోనుంచి కప్పులోకి కాఫీ వంచి ఆయన కిస్తుంది. ఆయన స్నానానికి నీళ్ళు తోడి సిద్ధంగా ఉంచుతుంది. తరవాత ఇద్దరూ ఎటువేపైనా షికారు వెళతారు.

ఓ రోజు తనికి అసలు సంగతి తెలిసింది. తను తండ్రి అనుకొంటూన్న అతను నిజంగా తన తండ్రి కాదుట. తన తండ్రి తను పుట్టిన కొద్ది రోజుల్లోనే చనిపోయాడుట. తన తల్లిమీద మొదటిసారిగా అసహ్యం కలిగింది. ఆ రోజు నించి ఇల్లు ఖైదులా అనిపించసాగింది. ఓ చిన్న ఉద్యోగం చూసుకొని ఎప్పుడు బయటపడదామా అని ఆత్రపడింది. ఎస్సెల్సీ పాసవగానే తనకి నర్సు ఉద్యోగం దొరికింది. తను వచ్చేసే రోజు తల్లి ఏడిచింది. ఎందుకో అదంతా నటనలా అనిపించింది.

"నువ్వెందుకు ఉద్యోగం చెయ్యటం? ఇక్కడ నీకేం తక్కువయిందని?" అంది తల్లి.

దానికి తను అప్పుడు సమాధానం చెప్పలేదు. డ్యూటీలో జాయినయింతరవాత జవాబిచ్చింది.

"నువ్వు చేసిన పని నాకు నచ్చలేదమ్మా! అందుకే నీ దగ్గిరుండటం నా కిష్టంలేదు!" ఉద్యోగంలో చేరిన తరవాత వివాహ జీవితంమీద ఆమె ఆశలు అడుగంటి పోయినాయి.

* * *

మరునటి రోజు శకుంతల డ్యూటీకి వెళ్ళి స్పెషల్ రూమ్‌లోకి తొంగి చూసింది. ముసలాయన బెడ్‌మీద లేడు. ప్రకాశం అటు తిరిగి కూర్చుని ఏవో వ్రాసుకొంటున్నాడు. ఎవరయినా కాలేజీ అమ్మాయికి ఉత్తరం వ్రాయటం లేదుకదా అని అనుమానం వచ్చింది. మెల్లగా అడుగులో అడుగువేసుకొంటూ వెళ్ళి అతని భుజాల మీదుగా తొంగి చూసింది. అతను డైరీ వ్రాస్తున్నాడు.

"ఇన్నాళ్ళ, నే నూహించుకుంటున్న అమ్మాయి ఇప్పుడు తటస్థపడింది. నేనంటే ఆమెకి ఎలాంటి అభిప్రాయముందో నాకు తెలీదు. కాని నేను శకుంతల లేందే జీవించడం కష్టమేమో! ..."

గుండెలు జల్లుమన్నాయి శకుంతలకి. మిగతా అక్షరాలు ఆమె కళ్ళకి మసగ్గా కనిపిస్తున్నాయి.

"శకుంతల నాకు కావాలి. వివాహానికి ఆమె ఒప్పుకుంటే నా కింతకంటె అదృష్టం ఏముంది? ..."

తాతగారు గదిలోకి వచ్చాడు. శకుంతల తనూ అప్పుడే వచ్చినట్లు పలకరించింది.

"ఏం తాతగారూ! ఎక్కడికి పోయారు?"

"మా ముసల్ది కొంచెం ప్రైవేటుగా మాట్లాడాలంది. నరేనని గేటువరకూ పోయి వచ్చాను ..."

ప్రకాశం డైరీ కంగారుగా షెల్ఫ్ అరలోకి తోసి లేచి నుంచున్నాడు.

"ఏమిటండీ ఆ రహస్యం? నా కొక్కడికీ చెప్పరూ?"

"మళ్ళీ ఎవ్వరితోనూ అనకు! మా తమ్ముడు కూతురు నా దగ్గిరే ఉండి చదువుతూందని చెప్పాను గదా! నిన్నే అది సెలవులకి ఇంటికి పోయింది. అది అటు వెళ్ళగానే ఇటువించి పోస్టులో ఓ 'లవ్' లెటరు వచ్చిందిట దానికి. దానికి లవ్ లెటర్లొస్తే దీని కెందుకో, మా ముసలిది ఊరికే కంగారు పడుతూంది. ఆ ఉత్తరం ఇంకో కవర్లో పెట్టి దానికి పోస్ట్ చెయ్యమని చెప్పాను... నన్నడిగితే, అడక్కపోయినాసరే, ప్రేమించుకోడాన్ని ఎంకరేజ్ చెయ్యాలి. మన దేశంలో—ఐ మీన్ మన ఆంధ్రదేశంలో—పెళ్ళిళ్ల విషయాల్లో ఆడపిల్ల అభిప్రాయాల్ని, ఇష్టాల్ని ఎప్పుడూ లెక్కచెయ్యడంలేదు... అందుచేతే మారేజిలు చడామడా ఫెయిలయి పోతూంట..."

"అవునండీ! ఒప్పేసుకొంటున్నాను ..." అన్నాడు ప్రకాశం.

"మరి, శకుంతల ఒప్పుకోవద్దూ?" అన్నాడు ముసలాయన.


"పర్లేదులెండి! ఆవిడ తరఫున కూడా నేనే ఒప్పుకుంటున్నాను ..." అన్నాడు ప్రకాశం నవ్వుతూ.

"ఇంతకూ నీ పెళ్ళెప్పు డమ్మాయ్?" అడిగాడు ముసలాయన.

శకుంతల ఏదో ఆలోచిస్తున్నదల్లా ఈ ప్రశ్నకి ఉలిక్కిపడింది.

"నా పెళ్ళా? ..."


మైకో ఫిల్టర్ ఇన్సర్టులను కొనండి...
మీ ఫ్యూయెల్ ఇంజక్షన్ ఎక్విప్‌మెంటును
సంరక్షించుకోండి




MICO LICENCE BOSCH
మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, బెంగుళూరు
అనుమతి పొందిన ప్రతినిధులు

■ దుర్గా డీసెల్ హౌస్, గాంధీ రోడ్డు, విజయవాడ-2 ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్సు, కాశేశ్వరరావు రోడ్డు, ఒక్కింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ ■ పయొనీర్ ఆటో మొబైల్స్, ట్రంకు రోడ్డు, గుంటూరు-1 ■ ప్రీమియర్ ఏజెన్సీస్, 'దుర్గాభవన్' 141, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్ రామదాసు బిల్డింగ్సు, పో. బా. నెం. 42, సుభాష్‌రోడ్డు, కాకినాడ-1 ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, బందరు రోడ్డు, విజయవాడ-2, ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రామదాసు బిల్డింగ్సు, డాబార రోడ్డు, విశాఖపట్టణం-4. ■ స్వస్తిక్ డీసెల్ & ఇంజనీరింగ్ కార్పొరేషన్, రంగనాయకులపేట, ట్రంకురోడ్డు, నెల్లూరు.

6

ASP-MICO-184 TEL

# బ్రూక్ బాండ్ బ్రూ

ఇన్‌స్టంట్

# క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!

ఇది క్షణంలో అయ్యేది!
సమయం మిగిలిస్తుంది!
డబ్బు ఆదా చేస్తుంది!

బ్రూ చెయ్యటం అతి సులభం! వేడినీళ్ళు, రుచికై పాలు, పంచదార కలపండి అంతే. నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

జ్ఞాపకం ఉంచుకోండి, హడావిడి గాని, గొడవ గాని, వడపోయటంలో సమయనష్టం గాని బ్రూ తో లేదు.

అదీ గాక మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత హెచ్చుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే, జాగ్రత్తగా కలుప బడినది.




Rensons/338B/2 TELR

"అవునండీ! త్వరగా చేసేసుకోండి! తాతగారూ, నేనూ కొత్తబట్టలు తొడుక్కొని, కారు ఫ్రంట్ సీట్లో కూచొని ఝామ్మని ఊరేగుతాం! ఏమండీ, తాతగారూ!"

"ప్చ్ ... నచ్చలేదోయ్!"

"ఏమిటి, శకుంతలగారు పెళ్ళాడ్డమా? ..."

"కాదు, నరకాసురా! మనం కారులో ఊరేగటం నచ్చలేదు. చేతికర్ర తీసుకొని, చుట్ట త్రాగుతూ బ్యాండ్‌మేళం వాళ్ళముందు దర్జాగా నడుస్తూంటే బావుంటుంది ..."

శకుంతల అక్కడినుంచి వడివడిగా వెళ్ళిపోయింది. ఆమె మనసంతా అదోలా అయిపోయింది. తిరిగి ఆ గదిలోకి పో బుద్ధికాలేదు. డ్యూటీ అయిపోయిన తరవాత చెప్పకుండానే తన గదికి వెళ్ళిపోయింది. కొన్నాళ్ళ క్రిందట ఓ సంఘటనతో మనసులో అడుగున పడిపోయిన కోరికలు తిరిగి తనని ఊగించేసినాయి. సరిగ్గా ప్రకాశం ఉన్న బెడ్ మీదే కాంతారావు ఉండేవాడు. రోజూ కార్లమీద ఎవరో ఒకరు వచ్చి అతనిని చూసి పోతూండేవారు. అతను గొప్పింటివాడని ఊహించుకొంది తను. అప్పుడప్పుడు కొంచెంగా గుండెనొప్పి వస్తూండేదతనికి. ఆ కాసేపు కళ్ళు మూసుకొని పడుకొనేవాడు. అతని తల్లి మాత్రం ఉదయం, సాయంత్రం కూడా వచ్చి చూసిపోతూండేది. తనతో ఏదో ఒకటి మాట్లాడుతూండేవాడు. ఓ రోజు సాయంత్రం ఓ అందమయిన అమ్మాయి అతనిని చూడ్డానికి వచ్చింది. తెల్లగా మెరిసిపోతూం దామె. చాలా ఖరీదయిన వేషం! తళతళ మెరిసిపోయే నగలు. చాలాసేపటివరకూ ఆమెనే చూస్తూండిపోయింది తను.

"అబ్బ! ఉక్కపోస్తూంది. గవర్నమెంట్ హాస్పిటల్లో ఎయిర్‌కండిషన్ రూమ్స్ ఎందుకు ఎరేంజ్ చెయ్యకూడదు? ... నర్స్! ఫాన్ ఆన్ చెయ్ ... అందుకనే ఇంట్లోనించి బయటకు పోను నేను ..."

ఇంకేమేమో మాట్లాడుతూం దామె.

శకుంతలకి ఆమెమీద విపరీతమయిన కోపం వచ్చింది. తనని ఓ సర్వెంట్‌లా ఆజ్ఞాపిస్తూంది ఫాన్ వెయ్యమని. కాంతారావు మీది గౌరవం కొద్దీ ఫాన్ స్విచ్ వేసి బయటకు వెళ్ళిపోయింది తను. తిరిగి కాసేపటికి ఏదో విషయం గురించి ఆ గదిలోకి వెళ్ళింది. కాంతారావు ఒక్కడే ఉన్నాడు.

"అబ్బబ్బ! చచ్చిపోతున్నానండి ఈ వచ్చే పోయే వాళ్ళతో! ఇప్పుడు వచ్చిన అమ్మాయిని చూశారుగదా! పేరు మణి! మణిని నా కిచ్చి పెళ్ళిచేయాలని మా అమ్మా, వాళ్ళ వాళ్ళూ కూడా పట్టుదలగా ఉన్నారు..."

"హాయిగా చేసుకోండి! ... చాలా అందమయిన అమ్మాయి ..."

"అవునా! అక్కడే దెబ్బ తినేసేరు! మణిని పెళ్ళాడ్డం నా కిష్టం లేదు..."

"ఊహుఁ!"

"అవునండీ! మణికి ప్రతి విషయంలోనూ గర్వం ఎక్కువ! ఎదటివాళ్ళని తక్కువచేసి మాట్లాడడం నేను సహించలేను. అలాంటి వాళ్ళంటే నా కసహ్యం..."

" . . . . . . "

"మాట్లాడరేమండీ! నాకు కావలసింది అందమొక్కటే కాదు. గుణం కూడా! మనిషన్న తరవాత ఆ అడకువ కూడా ఉండాలి. . .

ఈ విషయంలో నే నింతవరకు గమనించిన స్త్రీలలో మీ రొక్కరే నాకు నచ్చారు ..."

ఉలిక్కిపడింది తను. 'ఈయన అర్థం?'

"ఏమండీ! మిమ్మల్నో సంగతి అడగనా?"

తనకి చెమటలు పడుతున్నాయి.

"ఊఁ!" అంది అప్రయత్నంగా.

"మీ రింకా ఎందుకు పెళ్ళాడలేదు? ..."

తనేం జవాబు చెప్పగలదు? తనని పెళ్ళాడే వారెవ్వరూ లభించలేదనా? తన బాగోగులు పట్టించుకొనే వారెవ్వరూ లేరనా? ఒంటరిదాన్ననా?

"సారీ! మీ కిష్టంలేకపోతే చెప్పవద్దు ..."

తను అక్కడి నుంచి మౌనంగా వెళ్ళిపోయింది. ఆ వేళంతా తను ఆలోచిస్తూనే ఉంది. ఓ వేళ కాంతారావు తనని వివాహం చేసుకుంటాడా? "మీ రొక్కరే నాకు నచ్చారు" అనడంలో అతని ఉద్దేశ్యం అదేనా? లేక కేవలం తన చరిత్ర తెలుసుకోవాలని అభిలాష? ఏమయినా మళ్ళీ ఈ విషయం అతని దగ్గిరరాకుండా జాగ్రత్తపడాలి.

మరునాడు తనని చూడగానే అన్నాడు తను:

"ఏమండీ! రేపు నన్ను డిశ్చార్జ్ చేసేస్తారట..."

**స్వాతంత్ర్యం**

**అత్యధికమయిన స్వాతంత్ర్యం ఉన్నప్పుడే మానవజాతి ఉత్తమోత్తమ స్థితిలో ఉన్నదన్నమాట!**

**—దాంతే**

"చాలా సంతోషం!"

"నే నిక్కడనుంచి వెళ్ళిపోవడమా?"

తను ఉక్కిరిబిక్కిరయింది.

"నిన్న అలా అడిగి మిమ్మల్ని బాధించాను కదూ?"

"ఉహుఁ! ... లేదు ..." అంది తడబడుతూ.

"సారీ! అసలు మిమ్మల్ని అడగాలనుకొంది ఒకటి! అడిగింది మరొకటి! మిమ్మల్ని చూసి కొంచెం కన్‌ఫ్యూజ్ అయాను. రేపెలాగో వెళ్ళిపోతున్నాను. వెళ్ళేలోపల నా అదృష్టాన్ని పరీక్షించి చూస్తాను. ఈ విషయం చెప్పండి ...

నన్ను పెళ్ళాడ్డం మీ కిష్టమేనా? ..."

తన కళ్ళముందు తన పాత ఊహలు తిరుగుతున్నాయి.

"చిన్న ఇల్లూ, ఇంటిముందు చిన్న పూలతోటా, భర్త ఆఫీసుకు వెళ్ళడం, సాయంత్రం తిరిగి వచ్చేలోపల ఇల్లంతా నీట్‌గా సర్ది ..."

"మీరు ... మీరు ... నిజంగా అంటున్నారా?..."

"అవునండీ! వివాహమంటూ చేసుకొంటే అది మీతోనే అవాలనిపిస్తూంది. . . మీ రిలా అంగీకరించడమే మన వివాహానికి శుభసూచకంగా భావిస్తున్నాను. నాకు చాలా సంతోషంగా కూడా ఉంది. ఎంత సంతోషమో చెప్పలేను ... మా అమ్మకి ఇవాళే చెబుతాను, నాకు కావలసింది మణి లాంటి అమ్మాయి కాదు, శకుంతలలాంటి అమ్మాయి అని ..."

ఆ రోజంతా తన అదృష్టాన్ని తలుచుకొని ఉప్పొంగిపోయింది తను. తను ఊహించుకొన్న స్వర్గం చేరువవుతూంది. గృహ జీవితంలో అడుగు పెట్టబోతూంది. భర్తా, తనూ, పిల్లలూ ... మిగతా చాలా మంది నర్సులకి లభించని అదృష్టం తనకి కలగబోతూంది.

రెండు రోజుల తరవాత తనకి ఫోన్ వచ్చిందని చెబితే ఎటెండ్ అయింది. కాంతారావు మాట్లాడాడు.

"సాయంత్రం పార్క్ కోసారి వస్తారా! మీకోసం ఎదురుచూస్తుంటాను. అయిదు గంటలకల్లా వచ్చెయ్యండి!"

హాస్పిటల్ నుంచి వెళ్ళేరోజు వాళ్ళ అమ్మని మెల్లిగ ఒప్పించి తనతో చెబుతానన్నాడు. బహుశా అందుకే పిలిచి ఉండవచ్చు.

ఆ రోజు సాయంత్రం తన అలంకరణ పూర్తి కావడానికి గంట పట్టింది. చివరికి అద్దంలో చూసుకొంటే మణికంటే తను అందంగా ఉన్నట్లు అనిపించింది. తను వెళ్ళేప్పటికే అతను పార్కు గేటు దగ్గిరే నుంచుని ఎదురుచూస్తున్నాడు.

"పదండి..." అంటూ ఎదురుగా ఉన్న హోటల్లోకి దారితీశా డతను.

ఇద్దరూ ఫామిలీ రూమ్‌లో కూర్చున్నారు.

"నన్ను క్షమిస్తానంటే మీతో ఓ విషయం చెబుతాను ..."

తన గుండెలు వేగంగా కొట్టుకొంటున్నాయి. ఏమిటది? ఓ వేళ ... తనని వివాహం చేసుకోవడం ఇష్టంలేదంటాడా? మణితో మారేజి నిశ్చయమయిపోయిందంటాడా?

"చెప్పండి!" వణికే గొంతుకతో అంది తను.


"మా అమ్మగారు మన వివాహానికి ఒప్పుకోడంలేదు. చాలా ప్రయత్నించాను. చివరకు విసుగెత్తి 'శకుంతలతో కాకపోతే అసలు పెళ్ళే చేసుకో'నని ఖచ్చితంగా చెప్పేను. ఏ దేమయినా గాని ఓ నర్సుని చేసుకోవడం తన కిష్టంలేదంది. మీరంటే ఆమె కిష్టమే గాని, మిమ్మల్ని నర్స్ ఉద్యోగంలో ఊహించుకొని వ్యతిరేకిస్తూంది. ఆమెకు వ్యతిరేకంగా నడిచి ఆమెని బాధించటం నా కిష్టంలేదు. మీలో అనవసరంగా ఆశలు రేపాను. ముందువెనకలు ఆలోచించలేదు. ముఖ్యంగా మా అమ్మే దీనికి ప్రతిబంధకం అవుతుందనుకోలేదు... ఇందులో కొంతవరకూ మా అమ్మ మీద మణి ప్రభావం ఉందనుకొంటాను. మీరు నన్ను ఓ మిత్రుడిగా భావించి క్షమించమని వేడుకొంటున్నాను ..."

అతని కళ్ళవెంబడి నీళ్ళు తిరిగాయి.

సర్వర్ డ్రింక్స్ తీసుకొచ్చాడు.

"తీసుకోండి!" అన్నా డతను.

కొద్దిగా 'సిప్' చేసింది తను. కాని సయించలేదు. తన ఒళ్ళంతా ఎంతో బరువయిపోయినట్లు అనిపించసాగింది. రెండు రోజుల కలల జీవితం అక్కడితో అంతమయింది. తరవాత కాంతారావు మళ్ళీ కనిపించలేదు. ఆ గాయం నుంచి తను కోలుకొనేటప్పటికి చాలా కాలం పట్టింది.




సీత అంటూండేది:

"ఎందుకు మాన్ విచారం! బ్రహ్మ ముసలాడ పోయాడంటానికి మన జీవితాలు ఓ ఉదాహర లేపోతే ఏమిటి చెప్పు! మానసికంగా బాధపడుతూండట శారీరక బాధలు పడేవాళ్లకి శుశ్రూషలు చెయ్యడం. మన జీవితమంతా ఇంతే! అందుచేత మనని మనమే మర పోయి అందినంతవరకూ 'ఎంజాయ్' చెయ్యాలి. ఇం కంటె ఎక్కువ మనమేమీ ఆశించకూడదు కూడ ఆశించినా ఏముంది! చూశావుగా దురాశ దుఃఖం ...

ఇప్పుడిప్పుడే ఆ సంఘటనని మరిచిపోతూంది తన తిరిగి మళ్లీ అదే బెడ్‌మీద తనని ఆరాధిస్తూ ప్రకాశ భగవాన్! నాకు మంచి జీవితాన్ని ఇవ్వలేనివాడివి ఒక ఆరాధించే వ్యక్తిత్వాన్ని ఎందుకు ఇచ్చావు? నన్ను బ్రతకనివ్వవూ?

మరునాడు డ్యూటీకి వెళ్లేసరికి ప్రకాశం, తాతగా పెద్దగా పోట్లాడుకొంటున్నారు.

"అసలు మా కుర్రాళ్లందరూ చెడిపోడానికి మీ ముసలాళ్లే కారణం. అది చెయ్యొద్దు, ఇది చెయ్యొద్ద అని చిన్నప్పట్నుంచే 'బోర్' కొట్టడం మొదలెడతారు మా కదే చెయ్యాలనిపించేస్తుం దప్పుడు..."

"పోవోయ్, కుర్రకుంకా! నా సర్వీసంత లే నీ వయసు ..."

"హల్లో, గుడ్‌మార్నింగ్!" అన్నారు ఇద్దరూ శకుంతలని చూసి. ప్రకాశం చాలా నీటుగా ఉన్నాడు.

"ఏమండోయ్! రాత్రి మీరు కలలోకి వచ్చారు. కలేమిటో తెలుసా? మీరు ఓ ప్రొడ్యూసరు అయి పోయారంట. నన్ను ఓ పిక్చరు డైరెక్ట్ చేయమన్నా రంట. నేనేమో తాతగారిని హీరోయిన్ తండ్రిగా 'బుక్' చేశాను. కొంచెంసేపు షూటింగు కూడా జరిగింది. హీరోయిన్ భర్త చనిపోగానే ఊమ్మని ఓ హిట్ సాంగ్ ఏడుస్తూ పాడేస్తుంది. ఆ తరవాత భర్త శవాన్ని రాక్ ఎన్ రోల్ మ్యూజిక్‌తో దహనం చేస్తారు. శ్మశానం పక్కనే ఓ గ్రూప్ డాన్స్ కూడా ఎరేంజ్ చేశాము... అరె! వెళ్లిపోతున్నారేం?"

"వెళ్లక ఇక్కడెందుకు? ఈ వార్డుకి మీ రొక్కరే కాదుగా పేషెంటు? ..." అనేసి అక్కడినుంచి చర చరా వెళ్లిపోయింది. అతన్ని చూస్తుంటే ఒళ్లంతా కంపరం పుడుతూంది. తియ్యని మాటలు చెప్పి నమ్మించి తమ దారి తాము చూసుకుంటారు. మళ్లీ తన మామూలు జీవితం మొదలు ...

ఆ తరవాత ఒకటి రెండు సార్లు ఆ గదిలోకి వెళ్లింది కాని ఎవరితోనూ మాట్లాడలేదు. సాయంత్రం డ్యూటీమంచి వచ్చేస్తుంటే బయట గేటు దగ్గర నుంచుని ఉన్నాడు ప్రకాశం.

"ఏమండీ! ..."

"ఏమిటి?" తీవ్రంగా అడిగింది తను.

"ఇవాళ ఎందు కదోలా ఉన్నారు?... నే నేమయినా పొరపాటుగా ప్రవర్తించానా?"

తనకి ఒళ్లు మండిపోతూంది. తనని అసలు విషయంలోకి దించటానికి ప్రయత్నిస్తున్నాడు.

"మీరేం చేశారో మీకు తెలీదా?" తీక్షణంగా చూసింది అతని వంక.

ప్రకాశం కంగారుపడ్డాడు.

"నేనా? ఏం చేశాను?... ఏ... మీ... చేయలేదే...'

"ఇంకా అబద్ధాలు! కాస్త చనువుగా ఉంటే చాలు... నెత్తి ఎక్కేస్తారు..."

"ఏమండీ! మీరు ఏ విషయం గురించి మాట్లాడుతున్నారో నా కర్థం కావటం లేదు!" కొంచెం కోపంగానే అన్నాడు ప్రకాశం.

"ఊహూఁ! అలాగా! అదీ చెప్పాలన్నమాట! ... సరే ... నా గురించి డైరీలో ఏమి వ్రాశారు?" తను ఊహించుకొన్నట్లుగా ప్రకాశం ఏమీ కంగారుపడలేదు.

"మీరు నా డైరీ చూశారన్నమాట నాకు తెలీకుండా! పోనీండి, అదీ ఒకందుకు మంచిదే అయింది. నేను డైరీలో వ్రాసింది నా మనసులోని విషయం. నిజం, శకుంతలా! నేను మిమ్మల్ని ప్రేమించాను. మీరు అంగీకరిస్తే వివాహం కూడా చేసుకొంటాను. సీతగారు చెప్పారు. మీరోసారి మోసపోయారని. కాని నే నలాంటి వాణ్ణి కాదు. నాకు అడ్డుచెప్పేవా రెవ్వరూ లేరు. మా తాతాయిని చూశారుగా. తల్లీ, తండ్రీ అన్నీ ఆయనే నాకు. ఆయనకూ్కడా నేనే సర్వస్వం. ఆలోచించండి. మీరు అంగీకరించకపోతే నా దురదృష్టాన్ని నిందించుకొంటాను ... అంతే. వస్తానండీ!" వెనుదిరిగా డతను.

"మరో మాట! తాతగారు కూడా నా నిర్ణయానికి ఎంతో సంతోషించారు ..."

భారంగా గదిలోకి నడిచింది తను. మళ్లీ ఆలోచనలు. తిరిగి మరోసారి అదే స్థితికి వచ్చింది తను అప్పుడు కాంతారావు! ఇప్పుడు ప్రకాశం! మళ్లీ తన పాత కోరికలు. చిన్న ఇల్లూ, ఇంటిముందు ఓ చిన్న అందమయిన పూలతోటా, సాయంత్రమయేసరికి భర్తకోసం ఎదురుచూస్తూ తనూ ... మనసులోని ఆశలు రెక్కలు విప్పి నాట్యం చేస్తున్నాయి. తను కోరుకొన్న జీవితం చాలా దగ్గరలో ఉంది. అదీ తన నిర్ణయంమీద ఆధారపడింది. సీత ఏదోపాట పాడుతూంది పక్కగదిలో. కొంతమంది నర్సులు తప్పట్లు కొడుతున్నారు లయగా. వద్దు! అందినంతవరకూ అందుకునే ఈ జీవితం తనకి వద్దు. తృప్తీ, ఆనందం, శాంతీ నిండిన జీవితం తనకి కావాలి. కాని ... కాని ... మళ్లీ కాంతారావు గుర్తుకి వస్తున్నాడు.

"నీలో అనవసరంగా ఆశలు రేపాను ... నన్ను క్షమించు, శకుంతలా! ..."

మళ్లీ తన మామూలు జీవితం...రోగుల కేకలు... ఎమర్జెన్సీ వార్డ్ వేపు పరుగులు...ఆక్సిజన్ గొట్టాలు... పిచ్చికేకలు...బంధువుల ఏడుపులు...

రెండు రోజులు సెలవు పెట్టేసింది శకుంతల. పిచ్చి ఆలోచనలతో గడిపింది రెండు రోజులూ! రెండో రోజు సీత వచ్చింది.

"ఆ ముసలాయన నిన్నడుగుతున్నాడే! రేపు ఆపరేషన్ జరుగుతుం దాయనకి. ఈ ఆపరేషన్లో బ్రతికేవాళ్ళు చాలా తక్కువ. ఓ సారి నిన్ను చూడాలంటున్నాడు. నీకు బాగా ఫ్రెండయిపోయినట్లున్నాడే ..."

ఎందుచేతో ఈ వార్త ఏమీ ఆత్రత కలిగించలేదు శకుంతలకి. మళ్లీ ఆ గదిలోకి వెళ్లాలనిపించటంలేదు... మరో రోజు సెలవు.

ఆ రాత్రంతా ప్రకాశం ఆమె కళ్లలో ఉన్నాడు. తెల్లారేసరికి ఆమె దృఢంగా నిశ్చయించుకొంది ప్రకాశాన్ని తను ప్రేమిస్తూంది. వెంటనే అతనితో తన నిర్ణయం తెలియజేయాలి ... ఆ తరవాత ఈ వాతావరణానికి దూరంగా వెళ్లిపోవాలి ... సాయంత్రానికల్లా చాలా అందంగా అలంకరించుకొంది శకుంతల అద్దంలో చూసుకొంటే ... అదివరలానే తను మరింత ఎంతో అందంగా ఉన్నట్లనిపించింది ... గులాబీ రంగు చీర, అదే రంగు జాకెట్టూ తన కిష్టమయినవి

హాస్పిటల్లోకి నడిచి ప్రకాశం గది వేపు వెళ్లింది. ఎదురుగా ముసలాయన, ఆయన చుట్టూ ఆత్రంగా బంధువులు ... అవును! తను మరిచిపోయింది పూర్తిగా చూడాలంటే సిగ్గుగా ఉంది. ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రకాశం బెడ్ మీద మరో పేషెంటు... తన గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

సీత గదిలోకి వచ్చింది. . .

"సారీ! వెరీ సారీ! శకూ! ... పాపం ప్రకాశం ప్రొద్దున్నే చనిపోయాడు ... ఆక్సిజన్ ఇచ్చినా లాభం లేకపోయింది. . . ఆఖరిసారిగా నీ పేరు పలకరించాడతను."

తాతగారి కళ్లవెంబడి ధారావాహికంగా నీరు కారిపోతూంది.



వరలక్ష్మీ వ్రతం ఫోటో – ఎమ్. ఆర్. వెంకట్రమణన్ (మద్రాసు - 4)

ముసలాయనకి ఆపరేషన్ జరిగింది కాబోలు ... ఎలా ఉన్నాడో!

"తాతయ్యగారూ! ఎలా ఉంది?" దగ్గరగా నిలబడి అడిగింది తను.

ఆయన కళ్ళు చెమర్చాయి. ఒకో చుక్కా కన్నీరు బుగ్గలమీదకు జారుతూంది. ఏదో చెప్పాలని ప్రయత్నించీ చెప్పలేకపోతున్నాడు. ఆయన భార్య ఏదో మందు తాగించడానికి ప్రయత్నిస్తూంది... ఓరగా ప్రకాశం బెడ్ వంక చూసింది శకుంతల. అతని వంక

మెల్లగా బయటకు నడిచింది శకుంతల. మనసంతా ఖాళీ అయిపోయింది.

బండబారిపోయిన ట్లనిపించసాగిం దామెకి. ఏమీ ఆలోచనలు లేవు ...

"బ్రహ్మదేవుడికి ముసలితనం వచ్చిందంటానికి ... మన జీవితాలు ఉదాహరణ, శకూ ..." సీత అన్న మాటలు ఆమె చెవిలో మ్రోగుతున్నాయి ...

మళ్లీ ... తనూ ... హాస్పిటలూ ... ★